క్లుప్తంగా

'బీజేపీతోనే సుపరిపాలన'



మరికల్: బీజేపీతోనే సుపరిపాలన సాధ్యమవుతుందని జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు అన్నారు. మండలంలో శనివారం శక్తికేంద్ర బూత్‌స్థాయి అధ్యక్షులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కాంతారావు, నర్సిములు, నర్సన్‌గౌడ్, తిరుపతిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

నేడు ముగ్గుల పోటీలు

కోస్గి: మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం గాలి పటాల ఎగురవేత, మహిళలకు ఆన్‌లైన్‌లో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎకో ఫ్రెండ్లీ యూత్ అసోసియేషన్ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మధ్యాహ్నం 2 గంటలకు గాలి పటాల ఎగురవేత పోటీలు ప్రారంభమవుతాయన్నారు. అదే విధంగా మహిళలు తమ ఇళ్ల ఎదుట ముగ్గులు వేసి వాట్సప్ ద్వారా 9951324069, 9441016563, 9441565125 నంబర్లకు పంపించాలన్నారు.

సంక్రాంతి సంబురాలు

నారాయణపేట టౌన్ : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నగర శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలను నిర్వహిస్తున్నట్లు కార్యవాహ మరాఠి వెంకట్రాములు తెలిపారు. జిల్లా కేంద్రంలోని సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉదయం 7. 45 గంటలకు సంక్రాంతి ఉత్సవం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ రైల్వే ఉద్యోగి నర్సప్ప, ముఖ్యవక్తగా పాలమూర్ జిల్లా పర్యావరణ ప్రముఖ్ శ్రీదేవి హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

క్రీడాసామగ్రి అందజేత



మరికల్: యువజన వారోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న పోటీలకు మరికల్‌కు చెందిన బోయ రఘు తన సొంత ఖర్చులతో శనివారం క్రీడ సామగ్రితో పాటు టీషర్ట్‌లను అందజేశారు. యువక మండలి అధ్యక్షులు రవికిరణ్, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, మాజీ అధ్యక్షులు సుధాకర్‌గౌడ్, సంజీవరెడ్డిలు దాతను అభినందించారు.

భజనమండలి సభ్యులకు విరాళం

కోయిల్‌కొండ: మండల కేంద్రంలోని శ్రీఆదిఆంజనేయస్వామి భజనమండలి సభ్యుల దుస్తులకోసం వింజామూర్ మాజీ సర్పంచ్ కుమ్మరి రాములు రూ.10వేలను శనివారం మండల కేంద్రంలోని శ్రీఆదిఆంజనేయస్వామి దేవాలయంలో విరాళంగా అందించారు. ఈ దర్భంగా ఆయన ప్రతి శనివారం ఈ దేవాలయంలో అన్నదానకార్యక్రమం నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారి రాఘవేందర్‌రావు, భజనమండలి సభ్యులు రాచాల వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్పపడిపూజ



స్టేషన్ మహబూబ్‌నగర్: మకరజ్యోతి దర్శనం సందర్భంగా శనివారం సాయంత్రం జిల్లా కేంద్రం పద్మావతీకాలనీ అయ్యప్పగుట్టవద్ద భక్తిశ్రద్ధలతో పడిపూజ నిర్వహించారు. అంతకుముందు ఉదయం గణపతిహోమం, అయ్యప్పస్వామికి అష్టాభిషేకం, పుష్పాభిషేకం పూజలు చేశారు. హన్మేష్‌చారి పూజారి ఆధ్వర్యంలో పడిపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పనామస్మరణతో ఆ ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో భగవంతురావు, పంబరాజు గురుస్వామి, చంద్రశేఖర్, ప్రభాకర్, జనార్దన్, మోనేష్‌శెట్టి, హరి, శ్రీను, శివ, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో దీపాల వెలిగింత

అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రంలోని సంకల్పసిద్ధి హరిహర అయ్యప్పక్షేత్రంలో మకర జ్యోతి దర్శనాన్ని పురస్కరించుకుని శనివారం సాయంత్రం భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శబరిమలలో మకర జ్యోతి దర్శనం సందర్భంగా ఆలయంలో భక్తులు దీపాలను వెలిగించారు. అలాగే అయ్యప్ప గుట్టకు సమీపంలో రామస్వామి గుట్టపై ఉన్న శివాలయంపై భక్తులు మకర జ్యోతిని వెలిగించడంతో జ్యోతి దర్శనం జరిగింది. మూడు, నాలుగేళ్లుగా మకర దర్శనం సందర్భంగా ఇక్కడ జ్యోతిని వెలిగిస్తున్నారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

భోగి వైభోగం



మరికల్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు



టైరోడ్డులో భోగి సంబురాలు

కృష్ణా: గుడెబల్లూర్, టైరోడ్డు, వాసునగర్, మారుతి నగర్, ముడుమాల్, మురహర్‌దొడ్డి తదితర గ్రామాల్లో శనివారం భోగి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ముంగిళ్లలో భోగి మంటలు వేశారు. పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

మద్దూరు: మండలంలో శనివారం భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు.భోగిమంటలు వేశారు. మహిళలు, యువతులు ముంగిళ్లను రంగవల్లులతో అలంకరించారు.

ధన్వాడ: మండలంలోని ఆయాగ్రామాలలో శనివారం భోగి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ముంగిళ్లను రంగవల్లులతో అలంకరించారు. భోగిమంటలు వేశారు. చిన్నారుల తలపై భోగి పండ్లు వేశారు. పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

మరికల్: యువక మండలి ఆధ్వర్యంలో బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. నాయకులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలో శనివారం ఘనంగా భోగి సంబురాలను నిర్వహించుకున్నారు. శబరి పీఠంలో అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేపట్టారు. మల్లేపల్లిలో ముగ్గుల పోటీలు, అడుగుల భజన పోటీలను నిర్వహించారు.



మల్లేపల్లిలో పోటీల్లో పాల్గొన్న అడుగులభజన బృందం



సరాఫ్‌బజార్‌లో గంగిరెద్దుతో..



ముగ్గులు వేస్తున్న యువతులు



నందిపాడ్‌లో ..



మక్తల్ టీచర్స్ కాలనీలో..

కోర్టు డ్యూటీ ఆఫీసర్లకు రివ్యూ మీటింగ్



పేట పీఎస్‌లో మీటింగ్‌లో పాల్గొన్న అధికారులు



మాగనూర్‌లో..

నారాయణపేట రూరల్ : జిల్లాలోని అన్ని పీఎస్‌లలో కోర్టు డ్యూటీ నిర్వహిస్తున్న పోలీసు ఆఫీసర్లకు సంబంధిత ఎస్‌హెచ్‌ఓలు శనివారం వారివారి పీఎస్‌లలో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేసుల దర్యాప్తు, ప్రాసిక్యూషన్, ఇన్వెస్టిగేషన్ చేయాల్సిన పద్ధతిని వివరించారు. సాక్షులు, నిందితులను కోర్టుకు హాజరు పరిచే విధానం, సకాలంలో కేసులు పూర్తి అయ్యేవిధంగా తీసుకోవాల్సిన చర్యలు తెలియచేశారు. పోలీసు వ్యవస్థపై నమ్మకం కల్పించాలని, కోర్టు ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు.

మాగనూర్: జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు పోలీస్టేషన్‌లోని కోర్టు డ్యూటీ ఆఫీసర్లు, ఇతర వర్టికల్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. విధులలో నిర్వహణతో ప్రజలలో పోలీసులపై నమ్మకం పెరిగేలా చేయాలని మాగనూర్ ఎస్‌ఐ నరేందర్ అన్నారు. వివిధ అంశాలను ఈ సందర్భంగా వివరించారు.

నేడు పసుపు కుంకుమ కార్యక్రమం

నారాయణపేట రూరల్ : పట్టణంలోని శ్రీమరిగమ్మ దేవాలయంలో ఆదివారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని స్వకుళసాలి సమాజ్ ఆధ్వర్యంలో తిళ్ గుళ్, పసుపు–కుంకుమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, సాయంత్రం 3గంటలకు ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి కృపకు పాత్రులు కావాలని కోరారు.

మండలంగా ప్రకటించాలి

కోయిల్‌కొండ: మండలంలోని గార్లపహాడ్ పరిసరాల గ్రామాలను కలుపుతూ గార్లపహాడ్‌ను మండలంగా ప్రకటించాలని జేఏసీ నాయకులు రామునాయక్, వెంకట్రామిరెడ్డి, శ్రీహరిగౌడ్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లింగుపల్లి గ్రామ సర్పంచ్ అనిత ఆధ్వర్యంలో లింగుపల్లిలో జేఏసీ నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గార్లపహాడ్‌ను మండలంగా ప్రకటించే వరకు పరిసరా గ్రామాల ప్రజలతోపాటు ప్రజాప్రతినిధులు సహకరించాలని వారు కోరారు.

ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలి



ఎక్లాస్‌పూర్‌లో కంపెనీకి వ్యతిరేకంగా ముగ్గులు వేసిన మహిళలు

మరికల్: చిత్తనూర్‌లో ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని శనివారం మరికల్ అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాలను విడుదల చేశారు. కోయిల్‌సాగర్‌కు వచ్చే నీటిని దర్జాగా తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కంపెనీ రద్దుకు యువత ప్రాణాలకు తెగించి పోరాటాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ నెల 20 మరికల్ బస్టాండ్ ఎదురుగా జరిగే మహాధర్నాకు అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి సహకరించాలని కోరారు. కంపెనీ వ్యతిరేక కమిటీ నాయకులు గోపాల్, మురళీ, లక్ష్మయ్య, వెంకట్రాములు, నాగరాజ్ పాల్గొన్నారు.

ముగ్గులతో నిరసన

ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా ఎక్లాస్‌పూర్ గ్రామంలో మహిళలు ముగ్గులు వేసి నిరసన వ్యక్తం చేశారు. శనివారం భోగి సందర్భంగా ఇళ్ల ముందు ఇథనాల్ కంపెనీ రద్దు పర్యావరణం ముద్దు అంటూ ముగ్గులతో రాశారు.

విద్యుత్‌షాక్‌తో కాడెద్దు మృతి

ఊట్కూరు: మండలంలోని ఎడివెల్లి గ్రామంలో శనివారం ఉదయం విద్యుత్‌షాక్‌తో కాడెద్దు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన నర్సగౌడ్ అనే రైతు మేతకోసం కాడెద్దులను పొలానికి తీసుకెళ్లాడు. ఈ క్రమంలో మేతమేస్తూ ఓ ఎద్దు ట్రాన్స్‌ఫార్మర్ దగ్గరకు వెళ్లగా వేలాడుతున్న విద్యుత్ వైర్లు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. రూ.70వేల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



నెమళ్లపల్లిలో పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు



ఖానాపూర్‌లో కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ నర్సిములు

నారాయణపేట రూరల్ : మున్సిపల్ వైస్ చైర్మెన్ హరినారాయణ్‌బట్టడ్, సీఐ రవిబాబు వారియర్స్ డిఫెన్స్ అకాడమి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడాపోటీల ముగింపులో పాల్గొన్నారు. వాలీబాల్‌లో పోలీస్ టీం ప్రథమ, లయన్స్‌క్లబ్ టీమ్ ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. ఎస్‌ఐ సురేష్‌గౌడ్, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు మొల్గాన్‌జనార్దన్, సాయినాథ్, రవికుమార్‌గౌడ్, ఆత్మారాం, అథ్లెటిక్స్ నాయకులు పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్ : నెమళ్లపల్లిలో పీవైఎల్ ఆధర్యంలో శనివారం క్రీడాపోటీలు ప్రారంభమయ్యాయి. వక్తలు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని అందిస్తాయని అన్నారు. నాయకులు చెన్నారెడ్డి, సలీం, రామాంజనేయులు, ఇస్మాయిల్, కరుణ పాల్గొన్నారు.

మక్తల్: ఖానాపూర్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కబడ్డీ టోర్నమెంట్‌ను సర్పంచ్ నర్సిములు శనివారం ప్రారంభించారు. రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు గోపాల్, పీఈటీలు పాల్గొన్నారు.

నర్వ: సహకార సంఘం వైస్ చైర్మెన్ లక్ష్మన్న శనివారం ఎల్లంపల్లిలో హనుమాన్ యువజన సంఘం ,ఆధ్వర్యంలో ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు ప్రారంభించారు. లక్ష్మన్న, దండు అయ్యప్ప, సర్పంచ్ చెన్నప్ప, ఎం.రవి, ఎంపీటీసీ రాధమ్మ, ఉప సర్పంచ్ నాగరాజు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని బీజేపీ రాష్ట్ర నాయకులు రతంగ్‌పాండురెడ్డి అన్నారు. శ్యాసన్‌పల్లి రోడ్‌లో క్రికెట్ టోర్నమెంట్‌ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.గాంధీనగర్ యువకులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మక్తల్ సీఐ సీతయ్య పులిమామిడి గ్రామంలో ఛత్రపతియూత్ ఆధ్వర్యంలో క్రీడాపోటీలను ప్రారంభించారు. సర్పంచ్ సూరయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద : వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, అంజిలయ్యగౌడ్, సర్పంచ్ లాలప్పలు శనివారం ముస్తాపేట్, ఉడ్మల్‌గిద్ద గ్రామాల్లో క్రీడాపోటీలు నిర్వహించారు. నాయకులు పాల్గొన్నారు.



ముస్తాపేటలో క్రీడలను ప్రారంభిస్తున్న నాయకులు



పులిమామిడిలో మాట్లాడుతున్న సీఐ సీతయ్య



పేటలో క్రీడాకారులతో నాయకులు

మల్లికార్జునస్వామి పల్లకీసేవ



పల్లకీసేవలో పాల్గొన్న భక్తులు

మాగనూర్: మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జునస్వామి పల్లకిసేవను గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం పెద్దవాగు సమీపంలోని ఆలయం నుంచి మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. గ్రామ సమీపంలో శివాలయం వద్ద సాయంకాలం వరకు ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ పద్మమ్మ తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు నర్సిములు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: మండల కేంద్రమైన దామరగిద్ద, సజనాపూర్ గ్రామాల్లో మల్లన్న స్వామి జాతర ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈసందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మద్దూరు: మండల కేంద్రంలో శనివారం బంజారా గిరిజన విద్యార్థి సమైఖ్య నూతన సంవత్సర క్యాలెండర్‌ను జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు నర్సింహా, సంజీవ్‌కుమార్, ఆవిష్కరించారు. సహకరించిన దేవుల నాయక్‌కు ధన్యవాదాలు తెలిపారు. సంతోష్, రాజేందర్, రాంసింగ్, పార్టీ నాయకులు రహీం, యాదగిరి, హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

'దాడి చేసిన వారిని శిక్షించాలి'

కోస్గి: కొడంగల్ మండలంలో జరిగిన అంబేద్కర్ సభకు సంబంధించి కోస్గిలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో గుండుమాల్ మండల కేంద్రానికి చెందిన దళిత యువకుడు బాల్‌రాజ్‌పై దాడి చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి శిక్షించాలని కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చక్రవర్తి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆ సంఘం ప్రతినిధులు గుండుమాల్ గ్రామంలో బాధితుడు బాల్‌రాజ్‌ను పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. బాల్‌రాజ్‌పై దాడి చేసిన వారిని వదిలి పెట్టి కేవలం ఒకే వ్యక్తిపై కేసు నమోదు చేయడం తగదన్నారు. నాయకులు గోవిందు, లక్ష్మయ్య, కిష్టప్ప పాల్గొన్నారు.

లంకాల్‌లో 2కే రన్ పోటీలు

నర్వ: లంకాల్‌లో జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకోని 2కే రన్ పోటీలు నిర్వహించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని రన్నర్‌లు ఈ పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలను నర్వ ఎస్‌ఐ విక్రమ్ జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పోటీల విజేతలు ప్రథమ బహుమతి విజేత మహేష్‌బాబు(బాపన్‌పల్లి), రెండవ బహుమతి విజేత హుసేన్ (కానుకుర్తి), తృతీయ బహుమతి విజేత చరణ్ (బాపన్‌పల్లి)లకు రూ. 3016, రూ.2016, రూ.1016 నగదులను షీల్డ్‌తో పాటు అందించారు. సర్పంచ్ ఉమారాయిరెడ్డి, ఎంపీటీసీ చంద్రకళ, రైతుసమితి మండల కోఆర్డినేటర్ చిన్నయ్య పాల్గొన్నారు.



విద్యార్థికి సన్మానం



విద్యార్థిని సన్మానిస్తున్న గ్రామస్తులు

ఊట్కూరు: కొల్లూరు గ్రామానికి చెందిన విద్యార్థి సాయికృష్ణను ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఊట్కూరు సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని ఆదర్శంగా తీసుకుని మిగతా వారు విద్యార్థులు పట్టుదలతో చదివి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. పీఆర్‌టీయూ జిల్లా గౌరవాధ్యక్షులు లకోష్మిమరెడ్డి, మహ్మద్‌రఫీ, గోపాల్‌రావు, నాసీర్‌ఖాన్, రవి, ఉమామహేశ్, ప్రతాప్‌రెడ్డి, ఎల్లప్ప, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



వాహనదారులతో మాట్లాడుతున్న పోలీసులు

నారాయణపేట రూరల్ : వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ట్రాఫిక్ పోలీసులు అన్నారు. పట్టణంలోని వీరసవర్కార్ చౌరస్తాలో శనివారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పలు విషయాలు సూచించారు. మాట్లాడుతూ వాహనం నడిపే సమయంలో హెల్మెట్, సీటుబెల్టును తప్పనిసరిగా ఉపయోగించాలని, అవి మన ప్రాణాలను కాపాడుతాయన్నారు. అతి వేగం ఎంతో ప్రమాదకరమని, నిర్ణత వేగంతోనే వాహనాలను నడపాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని అందుకు వాహన యజమానులు, పిల్లల తల్లిదండ్రులు శిక్షార్హులన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని, ఇష్టారీతిగా పార్కింగ్ చేయరాదని, ఇతర వాహనాలకు ఆటంకం కల్గిస్తే ఫైన్ కట్టాల్సి వస్తుందన్నారు. అదేవిధంగా జైలు శిక్షా పడే అవకాశముందని జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.